# ఓ స్త్రీ రేపురా!

రచన: శ్రీ ఐ. ఎల్. ఎన్. చంద్రశేఖర్.



(రచయిత)

సంధ్య చీకట్లు అపుడపుడే ఆ పల్లెను అలుముకుంటున్నాయ్. పక్షుల కిలకిలా రావాలతో... తోపలనుండి ఇంటి కొచ్చే ఎద్దుల గంటల సవ్వడితో... చిన్న పిల్లల కేరింతలతో ఆ పల్లె ఓ ప్రత్యేకత సంతరించుకుంది.

ఊరి మధ్యలో రావిచెట్టు క్రింద కొంతమంది కూర్చుని మాట్లాడుకున్నారు. వారిలో ప్రెసిడెంట్ బుర్రమీసాల నాయుడు, నాయుడు బామ్మర్ది సుబ్బడు, మంత్రాల మారెయ్య మరి కొంతమంది రచ్చ బండమీద ఉన్నారు. తాగుబోతు రంగన్న ఏదో గొణుగుతూ వస్తున్నాడు. రంగన్న ఒంటరి జీవి. అది చిన్నపల్లే అయినా అన్ని వసతులూ లేకపోయినా 'ప్రసాదు' మాత్రం వుంది. అంటే ప్రభుత్వ సారాయి దుకాణం. ఆవూరిలో ప్రెసిడెంట్ బామర్ది నడుపుతున్నాడు. పేరుకు ప్రభుత్వందే అయినా దొంగసారా. అయినా పట్టించుకుండే దెవడు? అందులోను, ప్రెసిడెంట్ బామ్మర్ది అయిపోయె.

రంగన్న నడుస్తూ ఏదో వదురుకుంటూ తూలుతూ వస్తున్నాడు. రచ్చబండ దగ్గరికి వస్తూనే ఆగిపోయాడు. అతడి కళ్ళు చింత నిప్పుల్లగా మండుతున్నాయి. అందు క్కారణం రచ్చబండమీద నవ్వుతూ కూర్చుని ఉన్న వాళ్ళు.

'ఒరేయ్ దొంగ లం... కొడకల్లారా! మిమ్మల్ని నాయాల్ది... బతక నీయనురా... నీయమ్మ... కొడుకల్లారా నా భార్యను... బిడ్డను పొట్టన పెట్టుకున్నారు... రేయ్... ఒరేయ్... మిమ్మల్ని...' అంటూ అరుస్తున్నాడు రంగన్న.

'బావా! ఈడికి ఈ మధ్య పిచ్చి పెరిగిపోతుండాది' సుబ్బడు అన్నాడు.

'నిజమేరా...' సుబ్బడు.

'ఏందిరా కూచ్చొండరు... నాకు పిచ్చి ముదుర్తాండదా... నాక్కాదురా పిచ్చి ముదిరేది ప్రెజల జీవితాలలో ఆడు కుంటాడారే మీకురా... ఒరేయ్... దొంగ...'

'మారెన్నా! ఈన్ని పైకి పంపించకుద్దు... నాయాలు రోజు రోజుకూ ఎక్కువైపోతుండాడు. చుచ్చూ వూరకుంటే మితిమీరి పోతుండాది యవ్వారం' ప్రెసిడెంట్ నాయుడు చెప్పాడు.

'నా కొడకల్లారా... నన్ను పైకి పంపుతారా... ఒరేయ్ 'ఓస్త్రీ రేపురా'లాంటి వాటిలో ప్రెజల్ని మోసం చేత్తండరే మీకు... గోరి కడ్తారా అంటూ బొడ్డులోంచి కత్తి తీశాడు.

'ఒరేయ్! ఈరిగా వాన్ని పట్టుకోరా... సేతిలో కత్తుండాది సంపినా సంపుతాడు...'

వాడి చేతిలోవున్న కత్తిని గుంజుకున్నాడు ప్రెసిడెంట్ ఇంట్లో పాలెకాపు వీరన్న.

'ఒరేయ్... ఈరిగా నువ్వెందుకురా ఆనా కొడుకులు చెప్పినట్లింటావ్... వాళ్ళు నిన్ను నాసినం చేచ్చార్రా...'

'నువ్వు పదరా' అంటూ రంగన్నను వీరయ్య ప్రక్కకు ఈడ్చుకొచ్చాడు, రంగన్న తిట్టుకుంటూ వస్తున్నాడు. నేను మా ఇంటి ముందర అరుగుమీద కూర్చొని ఉన్నాను.

'నెమసకారం సామి' అన్నాడు రంగన్న.

'ఏం రంగన్న నీకు ఎన్నిసార్లు చెప్పాను త్రాగొద్దని... మళ్ళీ తాగుతూనే వున్నావ్... ఇలాగైతే నా దగ్గరకు రాకు' అన్నాను.

'సర్లే బాబు... రేపట్నుంచి తాగను బాబు... నిజం బాబు

మా యమ్మిమీద ఒట్టు బాబు...' అన్నాడు రంగన్న.

ఆ మాట అంటున్నపుడు అతని కళ్ళలోకి నీళ్ళు ఉబికి వచ్చాయి. తెలియకుండానే నాకూ బాధ కలిగింది. నాకు గతం ఓసారి కళ్ళముందుకు రాసాగింది.

X X X

సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం నేను ఆవూరికి వచ్చాను ప్రభుత్వ వైద్యాధికారిగా. వచ్చిన కొద్ది రోజులకే అర్థం అయింది ఆపల్లె మూఢనమ్మకాల ఉబిలో చిక్కుకొని ఉందని ఆ పూరిని నాయుడు వర్గం స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని. ఓ సారి అందురూ గోడలపైన ఇరువైపులా 'ఓస్త్రీ రేపురా' అని రాశారు. ఎందుకు రాశారు అలా అని రంగన్నను అడిగాను.

'ఆదా సామి రాతిరి జాములో ఓ ముసల్ది వాకిలి కాడి కొచ్చి పిలుచ్చాదంట...వాకిలి తెరుచ్చే...అన్నే రకతం కక్కి సచ్చరంట! అలా రాచ్చే రాదంట సామి ... వీల్లింట్లో దేవుడుండాడని పోతాదంట' చెప్పాడు రంగన్న.

'నీకెవ్వరు చెప్పారు రంగన్నా? ఇంతకముందు కూడా ఇలాగే జరిగేదా? అడిగాను.'

'అపుడే...ఓసారి సామి ఇలాగే జరిగింది సామి .. కొత్తగా ఓ అయ్యోరు (టీచర్) వచ్చిండు. ఆయనింటికి రాయలేదు ...ఆయన్ని ముసల్ది వచ్చి కత్తిలో పొడ్చి పోయినదంట సామి ...'

ఈ విషయం నాకూ తెల్సు. ఈ పని చేస్తున్నది నాయుడు వర్గం. నాయుడు ప్రజల్ని భయపెట్టి ప్రయోజనం పొందుతున్నారన్న మాట అర్థం అయింది.

'సామి!'

'ఏం రంగన్నా?'

'తమరు రాయరా సామి!'

'ఎందుకు రంగన్న అదంతా మన పిచ్చిగానీ...'

'లేదు సామి తమరికి తెల్దు! నిజంగానే రాయి సామి లేకుంటే ...'

'నేను ఒకటి చెస్తా విన్ను రంగన్నా! ఓ టౌన్‌లో ఓ సారి ఇలానే రాశారు. కానీ రాత్రిపూట కొంతమంది ముసుగులు కప్పుకుని దొంగలు వాకెళ్ళు తట్టి లోపలికొచ్చి బెది

With best compliments from :

Phone : 26065 Tel. : "SANTHI STAR"

Santhi Diamonds

Prop. : B. K. N. KANNAN

37, Big Sowrastra Street, TIRUCHIRAPALLI - 620 008.

శాంతి వజ్రములు

మేము అత్యుత్తమమైన బెకొలీన్ స్టార్ డబుల్ కటింగ్
శాంతి స్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్నిచ్చే రీతిగా
తయారిస్తున్నాము.

రసాయనిక వజ్రాలను తయారించుటలో

మాదొక ప్రత్యేకత.

రించి దోచుకుపోయేవారు. వారిని పోలీసులు పట్టుకుని అసలు విషయం రాబట్టారు. అలాగే ఈ వూర్లో కూడా ప్రజలను భయపెట్టి తమ ప్రయోజనాలను కొంతమంది తీర్చుకుంటున్నారనిపిస్తోంది. అందుకే నేను రాయను.'

'అంతేనా సామి' అమాయకునిగా అడిగాడు.

'అవును రంగన్నా అంతే' చెప్పాను.

'అయితే నేనూ తుడిపేచ్చాను సామి దాన్ని' అంటూ వెళ్ళిపోయాడు.

తర్వాత రెండ్రోజులకు ఓ రోజు రాత్రి రంగన్న భార్యను ఎవరో నలుగురు వ్యక్తులు ఎత్తుకుపోయి దారుణంగా మానభంగం చేసి చంపి పొలాల్లో పాడేశారు. గోడమీద రాయకపోవడంతో ముసలామె వచ్చి చంపిందని పుకారు పుట్టించారు. రంగన్న మొదట్లో నమ్మాడు. పోస్ట్‌మార్టం రిపోర్టు తెలిశాక విషయం అర్థం చేసుకున్నాడు. మరికొన్ని రోజులకు రంగన్న ఐదేళ్ళ బిడ్డను పొడిచి చంపారు. అప్పట్నుంచి రంగన్నకు త్రాగుడు అలవాటయింది. ఆ బిడ్డ అంటే రంగన్నకు అమితమైన అభిమానం, ప్రేమ. ఆ పాప చనిపోవడంతో రంగన్న తాగుడుకు బానిసై పోయాడు.

'ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం' అంటూ మా అబ్బాయి శ్రీశ్రీగారి "దేశచరిత్రలు" గట్టిగా చదువుతూ వుండటంతో గతంనుంచి బయటపడ్డాను.

పల్లెల్లోనే కాదు అనేక పట్టణాల్లో చదువుకున్న వారు కూడ ఈ విధంగా అర్థంపర్థంలేని మూఢనమ్మకాల ఊబిలో ఇరుక్కుని వున్నారు.

ఈ పల్లెల్లో పెద్దమనుషుల పెత్తనం ఇంకా ఎన్నాళ్ళు సాగుతుందో? ఇంకా ఈ ప్రజలు పెద్దమనుషుల అరాచకానికి, అణచివేతకు ఎంతకాలం గురికావాల్సి వుందో?

"పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టెను' 'చిరకాలం జరిగిన మోసం బలవంతుల దౌర్జన్యాలు. ధన వంతుల పన్నాగాలు ఇంకానా? ఇకపై చెల్లవ్!'

"ఒక వ్యక్తిని మరొక వ్యక్తి. ఒక జాతిని వేరొక జాతి పీడించే సాంఘిక ధర్మం ఇంకానా? ఇకపై సాగదు" చదువుతూనే వున్నాడు మా వాడు. *

'కథాంజలి' స్వర్ణోత్సవ సంచికకు మా శుభాకాంక్షలు:

Estd 1957 Phone: 373



ఎల్లప్పుడూ...

మా ప్రసిద్ధిచెందిన

* జంకాళాలు, * బెడ్ షీట్లనే

ఉపయోగించండి.

ఆంధ్రప్రదేశంలో, మా ప్రతినిధిగా చేరుటకు సమర్థులైనవారి నుండి

దరకాస్తు కోరబడుచున్నాము.

: తయారించువారు :

**Rainbow Industrials**

P. B. No. 261 : : BHAVANI - 638 302.